"అమ్మాయి నచ్చిందనే అంటున్నావు. కట్నం కానుకలు వాళ్ళిచ్చే వాళ్ళే అయినా, నీకు ముందరనించే అవసరం లేదు. మరింక సందేహము, ఆలోచించటం దేనికి? నా కేమీ అర్థంకావటం లేదు, ప్రసాద్. యూ ఆర్ ఎ వెరీ సన్నీ గై."

"నిజమే, శేఖర్! నా కిలాంటి సన్నీ సిట్యుయేషన్ వస్తుందని కలలోకూడా అనుకోలేదు ఎప్పుడూ. నాకు భార్య కాబోయే అమ్మాయికి ఈ అర్హత లుండాలి, ఈ విధంగా ఉండాలి అనుకుంటూండే వాడిని. అరుణకి నేను కోరుకున్న కన్నా ఎక్కువే అర్హత లున్నాయి. కానీ ..."

"ఊఁ, కానీ ... ఆగిపోయావేం? ఏమిటా వింత పరిస్థితి? దేనికి సందేహిస్తున్నా వసలు? నువ్వు వాళ్ళిళ్ళు, పద్ధతులు—అన్నీ స్వయంగానే చూశావుకదా! అరుణ తల్లి విశాలాక్షమ్మగారు మంచి మర్యాదగల ఆవిడ. మంచి సంప్రదాయం కలిగిన కుటుంబం. పాపం, భర్త బ్రతికి ఉన్న రోజులలో చాలా దర్జాగా బ్రతికారు. ఆవిడ కావ్య శాస్త్ర చదువుకుని, సంస్కారం ఉన్న మనిషి. అసలు ఇలాంటి అవకాశం చాలా కొద్ది మంది యువకులకే వస్తుంది. మరి నువ్వేమో సందేహిస్తున్నావు. ఆవిడ పెళ్ళి వగైరా ఎలా చేస్తారో అని కాదు కదా నీ సందేహం? ఆవిడ తన కున్నదంతా వెచ్చించి చేసే రకం. కూతురంటే పంచప్రాణాలు. పాపం, ఎప్పుడూ అంటూంటుంది—'అరుణ పెళ్ళి చేసేస్తే చాలు. నాకు ఇంకేమీ అక్కర్లేదు. ఎలాంటి అబ్బాయి దొరుకుతాడో, ఏమో! నే నొక్కతెనే నెగ్గలేను. మీరంతా సహాయం చేసి, నన్ను గట్టెక్కించాలి' అని. ఇంతకీ, నీ సందేహ మేమిటో చెప్పరాదూ చదువక!"

శేఖర్‌కి ప్రసాద్ మనసు అంతు చిక్కటం లేదు.

శేఖర్ విశాలాక్షిగారిని మెచ్చుకుంటూ చెబుతూంటే, ప్రసాద్‌కి ఒళ్ళు మండింది. మనసు చికాకు పొందింది. కానీ, తన అనుమానం అతనికి ఎలాగ, ఏమని చెబుతాడు? పైగా విశాలాక్షిగారు శేఖర్‌కి భార్యవైపు చుట్టం కూడాను! అందుకే ప్రసాద్—'ఆ సంబంధం ఇష్టం లేదు' అని చెప్పకుండా, తన కిప్పుడప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదని చెప్పి, ఆ విషయం గురించి అతని కింక మాట్లాడటం కూడా ఇష్టం లేనట్లు ఆవలించి ఒళ్ళు విరుచుకుంటూ, "ఫర్‌గెట్ ఎబౌట్ ఇట్, బ్రదర్..." అన్నాడు. అయితే, శేఖర్‌కి ఈ జవాబు తృప్తి కలిగించలేదు. కాని, ప్రసాద్ దేనిని గురించి మాట్లాడదలుచుకోడో, దాన్ని గురించి మాట్లాడించటం బ్రహ్మతరం కూడా కాదని శేఖర్‌కి బాగా తెలుసు. అందుకే టాపిక్ మారుస్తూ అడిగాడు:

"అన్నట్లు నీ శ్రీనగర్ ప్రయాణం ఎప్పుడు? అక్కడ జరగబోతున్న సెమినార్‌లో నువ్వు కూడా ఒక పేపరు చదువుతున్నా నన్నావు. ప్రిపరేషన్ పూర్తయిందా? నీ టాపిక్ ఏమిటి?"

ఆ విషయం గురించి ఉత్సాహంగా సమాధానాలు చెప్పాడు ప్రసాద్.

"ప్రైమేట్స్ ... అంటే కోతులు, ఏప్స్, మనిషి ... ఈ జాతిలోకి వస్తాయి. మనిషి ఎన్నో రకాల పరిణామం చెంది, మేధ కూడా కలిగి ఉండి, సృష్టిలో ఉన్నతమైన జీవిగా భావించ బడుతున్నా, మనిషిలో అప్పుడప్పుడు పశువులో కంటే ఎక్కువ పశుత్వం బయట పడుతూంటుందనీ, మనిషి ఏర్పరుచుకున్న సంఘం కూడా ఒక జంతు ప్రదర్శనశాలే అనీ, మనిషి ఎంత మేధావంతుడైనా ఇంకా అతనిలో జంతు సంబంధమైన ఇన్‌స్టింక్ట్స్ ప్రాధాన్యం వహిస్తూనే ఉన్నదనీ ... ఇటువంటి విషయాలపై నా పేపరు నడుస్తుంది. పేపరు చాలావరకు తయారయింది కానీ, ఇంకా రెండు మూడు పుస్తకాలు చదివి, మేటరు సేకరించవలసి ఉంది. అప్పుడుకాని నాకు తృప్తికరంగా ఉండదు. అసలు అందరికీ, అంటే ఈ సబ్జెక్టుతో పరిచయమున్న వారికి తెలిసిన విషయాలు, ఇదివరకు చర్చించబడ్డ విషయాలు ఇవే. నేను మళ్ళీ వ్రాస్తే, ఇంక ప్రయోజన మేముంది? ఈ సెమినార్లు ఏర్పాటు చేయుటంలో ముఖ్యోద్దేశ్యం విజ్ఞాన వ్యాప్తి మాత్రమే కాదు. ఒక సైంటిస్టు పరిశోధించి, కనిపెట్టిన ఒక విషయాన్ని వేర్వేరు మేధావులు వేరు వేరు విధాలుగా ఎలా ఇంటర్‌ప్రెట్ చేయుగలరు? ఏది ఎక్కువ సమంజసంగా ఉంది అన్నది పరిశీలించి, వివిధ రకాల అభిప్రాయాల ద్వారా రిసెర్చిని కొత్త పంథాలలో నడిపింప జేయవచ్చుని. కాబట్టి నేను ఈ పేపర్ ఏదో తప్పనిసరి మొక్కుబడి అన్నట్లు కాక, జువాలజీ శాఖకి ఏదైనా ప్రయోజనం కలిగించాలనీ, మన యూనివర్సిటీ నించి బెస్టు కాంట్రిబ్యూషన్ ఉండాలనీ నా పట్టుదల, తాప్రయమూను. అసలు మనలో చాలా మందికి నాలెడ్జి సంపాదించాలన్న కుతూ

## ఆచంట ఉమాదేవి

హలం ఉన్నా, సబ్జెక్టుమీద ఏయే పుస్తకాలున్నాయో, అవి ఎక్కడ లభ్య మవుతాయో కూడా తెలియక పోవడం ఒక పెద్ద లోపం. ఇంకో తమాషా ఏమిటో చెప్పనా, శేఖర్? మనకి ఫారిన్ నించి వచ్చే కొన్ని విజ్ఞానదాయకమైన పుస్తకాలు, అందులో ముఖ్యంగా బయాలజీ, సైకాలజీలకి సంబంధించినవి—వాటి పేరునో, అట్టపై బొమ్మనో చూసి మన ప్రభుత్వం ఆ పుస్తకాల దిగుమతి రద్దుచేసి పారేస్తుంది. అందుకే, మన దేశంలో విజ్ఞానానికీ, మంచి పుస్తకాలకీ అంత కొరత! ..." ప్రసాద్ ఆవేశంతో చెప్పుకుపోతూంటే కుతూహలంగా విన్నాడు శేఖర్. చివరికి నవ్వేస్తూ, "అసలు బ్రహ్మచారి తత మర్కటః అన్నారు. పైనించి నీ సబ్జెక్టు అదే అంటున్నావు. ఇక నిన్ను దేవుడే కాపాడాలిలే. శ్రీనగర్ వెళ్ళేలోగా మళ్ళీ కలుస్తాంగా, సీ యూ దెన్. గుడ్ నైట్ ..." అంటూ లేచి, ప్రసాద్‌తో కరచాలనం చేసి వెళ్ళిపోయాడు శేఖర్. శేఖర్ భార్య ఊళ్ళో లేదు. ఒంటరిగా ఉన్నప్పుడు, వీరిద్దరికి రాత్రిళ్ళు ఇలా ఏవో కబుర్లతోనో, సినిమాలు చూస్తూనో కాలం గడపటం అలవాటే.

ప్రసాద్, శేఖర్ యూనివర్సిటీలో పనిచేస్తున్నారు. శేఖర్‌ది మాథమాటిక్స్ డిపార్ట్‌మెంటు. ప్రసాద్‌ది జువాలజీ. ప్రసాద్‌కున్న అతి తక్కువ మంది స్నేహితులలో శేఖర్ సన్నిహితుడు. ప్రసాద్‌కి తల్లిదండ్రులుకానీ, అన్నదమ్ములుకానీ లేరు. ఒక అక్కమాత్రం ఉంది. వివాహితురాలు. అతను శేఖర్‌నీ, అతని భార్యనీ అన్న వదినలుగా భావించి గౌరవిస్తాడు. వారూ అతనిని చాలా ఆప్యాయంగా చూస్తారు. ఇప్పుడు ఈ అరుణ అనే అమ్మాయి సంబంధం సజెస్ట్ చేసి, ప్రోద్బలం ఇచ్చింది కూడా వీరే.

శేఖర్ వెళ్ళిపోయాక, తను వ్రాస్తున్న పేపర్‌కోసం కొన్ని పుస్తకాలు తీసి తిరగేయసాగాడు ప్రసాద్. అతని కిప్పుడు చాలా సమయం తీవ్రంగా చదవడంతో, చదివిన దాని గురించి ఆలోచించి వ్రాయడంతో కాలం గడిచిపోతూంది. రాత్రి పన్నెండు గంటలు దాటుతూండగా, అలసట, విసుగు వల్ల అతని మనసు, మేధ సహకరించ మని మొండికేశాయి. చదివినదేదీ బుర్రకెక్కుతున్న ట్లనిపించ లే దతనికి. పుస్తకాలు మూసేసి లేచాడు. తెరిచి ఉన్న కిటికీలోంచి వచ్చే చల్లని గాలి శరీరానికి హాయి కలిగించింది. స్వచ్ఛమైన గాలి పీలుస్తూ, కిటికీలోంచి బయట ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని చూస్తూ నిలబడ్డాడు కొన్ని క్షణాలు.

# ఇన్‌స్టింక్ట్స్

# ఇన్‌టెలెక్ట్

ఆ తరవాత, 'అబ్బ, హైదరాబాదులోనే ఇంత చలిగా ఉంటే, మరి ఇంక శ్రీనగర్‌లో ఏకంగా మంచే కురుస్తూ ఉంటుంది కాబోలు' అనుకుంటూ, కిటికీ తలుపులు మూసి పక్క మీద వాలాడు. శారీరకంగా, మానసికంగా కూడా అలిసిపోయిన మనిషికి నిద్ర రావటమూ కష్టమే. ప్రసాద్ నిద్ర పట్టక ఇటు అటు దొర్లుతూ ఆలోచిస్తున్నాడు.

'శ్రీనగర్ భూతల స్వర్గ మంటారు. అందులో ఇది అక్కడ పూలకీ, పళ్ళకీ కూడా మంచి సీజనట. అక్కడ తోటలు కన్నుల పండువుగా ఉంటాయట. తను అదృష్టవంతుడు. ఫ్రీగా శ్రీనగర్ చూసే అవకాశం లభించింది. కానీ ... తను, మళ్ళీ, అంటే ఇంకోసారి ... అదే ... వివాహానంతరం కూడా శ్రీనగర్‌కి ... హనీమూన్ వెళ్ళాలి ... అక్కడి చల్లని వాతావరణం, పక్కన ప్రియ సఖి! తామిద్దరూ దాల్ లేక్‌లో బోటు షికార్లకీ, నిషాత్ గార్డెన్సులో వాహ్యాళికీ ... ఆ శుభ సమయం ఎప్పుడో ... ఇంకా!...' అనుకుంటూ మధురమైన ఊహల్లో తేలిపోతున్న ప్రసాద్‌కి, హఠాత్తుగా అనుకోకుండా అరుణ గుర్తు వచ్చింది. అనుకోకుండా, వద్దనుకున్నా ఆ అమ్మాయే గుర్తు వస్తోంది. శేఖర్‌నీ, మరి కొంత మందినీ ఆ సంబంధం గురించి కానీ, అసలు తన పెళ్ళిని గురించి కానీ ఎత్తవద్దని మందలించాడతను. కానీ, మనసే అదుపులో ఉండటం లేదు అనుకున్నాడు. ప్రసాద్‌కి అరుణ చక్కని రూపమూ, ఆమెతో కలిసి తిరిగిన స్థలాలూ, తమ సంభాషణ—అవే గుర్తుకు రాసాగాయి. 'అంటే తను సబ్‌కాన్షస్‌గా అరుణని కోరుకుంటున్నాడా? కావచ్చు! కానీ, ఆమెకీ తల్లి పోలిక వస్తే ...!! ఆవిడ – విశాలాక్షిగారు! అబ్బ, ఎంత జుగుప్సాకరమైన ప్రవర్తన ఆవిడది!...' అనుకుంటూ గత వారంలో తను అరుణని చూడటానికి వెళ్ళినప్పటినీ, ఆ తరవాతనీ అనేక సంఘటనలు నెమరువెయ్యసాగాడు.

ఆ రోజు తను అరుణని చూడటానికి పక్షొవిని శేఖర్ తన ఎదురుగానే విశాలాక్షి గారికి ఫోన్ చేశాడు. తన స్నేహితుడు సింప్లిసిటీనే ఇష్టపడతాడనీ, పెళ్ళి చూపులు అంటూ అట్టహాసం చేయవద్దనీ, అంతేకాక అక్కడ అరుణ, విశాలాక్షిగారు తప్ప మరే ఇతర బంధుమిత్రులు ఉండరాదనీ తన తరపున ఆమెను కోరాడు శేఖర్. తను శేఖర్‌ని కూడా రావద్దని, వారి అడ్రెసు తీసుకుని ఒంటరిగా బయలుదేరాడు స్కూటర్ మీద.

అందంగా ఉన్న ఇంటినీ, ఇంటి ముందర పూల తోటనీ చూసి, 'వారి అభిరుచి ఉత్తమంగా ఉంది' అనుకుంటూ లోపలికి వెళ్ళాడు.

తను డ్రాయింగ్ రూమ్‌లో అడుగు పెట్టేసరికి, అక్కడ కిటికీ కర్టెన్లని తొలగిస్తూ వెనుదిరిగి నిలబడి ఉన్న యువతిని చూసి, 'సన్నని నడుము, పసిమి ఛాయ, పర్‌ఫెక్ట్ ఫిగర్ ... ఈమె అరుణే అయి ఉంటుంది' అనుకుంటూండగా, తన బూట్ల చప్పుడు విన్నే వెనుదిరిగిన ఆమె, తనని చూసి నవ్వుతూ ఆహ్వానిస్తూ, "రండి, నేను ... అరుణ మా అమ్మాయి" అంటూ తనని పరిచయం చేసుకుంది. ఆవిడ్ని చూడగానే గతుక్కుమన్నాడు తను. ఆవిడే విశాలాక్షిగారంటే నమ్మలేకపోయాడు. శేఖర్ చెప్పిన దాన్ని బట్టి ఆవిడ్ని నెరిసిపోయిన జుట్టుతో, దీనమైన కళ్ళతో, ముగతోడు, అందలేని ఒక విధవ స్త్రీని ... తనకి కాబోయే అత్తగారు అన్న గౌరవనీయ స్థానంలో ఒక ఆకారం మనస్సులోనే ఊహించి ఉన్నాడు. తీరాచేసి, ఈవిడ వయస్సు నలభై, నలభై అయిదు తప్పక ఉండాలి. కానీ, పాతికేళ్ళ యువతిలా ఆరోగ్యంగా, బిగువు సడలని శరీరంతో, బోట్‌నెక్ బ్లౌజుతో, నైలాన్ చీరతో, మంచి హెయిర్ స్టైలుతో, పెదవులకి ఎర్రని రంగుతో ఉంది. తనని చూడగానే మిలమిలలాడే కళ్ళతో, పెదిమల మీద చిరునవ్వుతో చూసి, తనని పరిచయం చేసుకుని తర వాత ఒయ్యారంగా—"కూర్చోండి ..." అంటున్నప్పుడు, తను గ్రహించాడు— ఆమె పెదవులకు రంగు పూయలేదనీ, తాంబూలం నములుతున్నదనీ. సెక్స్ పోసే స్త్రీలంటే ఒక విధమైన తక్కువ అభిప్రాయం ఉంది అతనికి. అందులో ఈవిడ విడో అయి ఉండి! అందుకే మొదటి చూపులోనే విశాలాక్షిగారంటే సదభిప్రాయము, గౌరవము కలగలేదు తనకి. కానీ, వెంటనే 'ఈ సంబంధం వద్దు' అనుకోకపోవటానికీ, ఆలోచించటానికీ కారణం ... అరుణ!

అరుణని చూసి చూడగానే ఆమెలో ఏదో విశిష్టత గోచరిస్తుంది ఎవరికైనా. ఆమెను కలుసుకున్నదీ, కలిసి గడిపినదీ కొద్ది సమయమే అయినా, ఆమె 'ఇంటలెక్చువల్స్'లోకి వస్తుందనీ, పరిపక్వత గల యువతి అని అనిపించింది తనకి. కానీ, ఆమె నవ్వుతూ తన వైపు చూసినప్పుడు, ఆమె కళ్ళలో విశాలాక్షిగారి ఛాయలు కదిలి తన మనసు, శరీరము కుంచించుకు పోయేది.

తనకి భార్య కాబోయే స్త్రీలో ఎన్నో కోరుకుంటున్నాడు తను.

ఎంతో చదువుకుని కూడా సింపుల్‌గా, ఛార్మింగ్‌గా నమ్రతతో, అణకువతో ఉన్న ఆడపిల్లలు కూడా కొంత మంది వివాహం కాగానే ప్రవర్తనలోను, వేష భాషలలోను గుర్తు పట్టలేనంతగా మారిపోతూంటారు. అరుణ విషయంలో ఎవరు చెప్పగలరు? ఏమయినా సరే, ఈ విషయంలో తను జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి, త్వరపడకూడదు అనుకున్నాడు.


ఆ తరవాత కూడా తను అరుణ కంటే ఆమె తల్లినే ఎక్కువ కలుసుకోవటం తటస్థించింది.

ఆ రోజు అరుణ అభ్యర్థనపై వారి ఇంటికి టీకి వెళ్ళాడు. తను వెళ్ళేటప్పటికి ఇంకా అరుణ కాలేజీ నించి వచ్చినట్లు లేదు. ఇల్లు నిశ్శబ్దంగా ఉంది. డ్రాయింగ్ రూమ్‌లో వారిద్దరినీ గూర్చి ఆలోచిస్తూ కూర్చున్నాడు. తన కప్పు డీలా అనిపించింది— శేఖర్ అరుణకి తండ్రి లేడనీ, ఉన్న ఆస్తినీ, సేవింగ్సునీ జాగ్రత్తగా, పొదుపుగా వాడుతూ తల్లి కూతుర్ని పెంచి చదివించిందనీ, అయిన వాళ్ళెవరూ వాళ్ళకి లేరని, ఎక్కువగా స్నేహితుల ప్రోద్బలంతోనే, సహాయంతోనే ఆవిడ తట్టుకుని నిలబడగలిగిందని చెప్పడం వల్ల, తనకు వారిని చూడకముందు ఒక రకమైన సానుభూతి, ఇష్టం కలిగాయి. కానీ, తీరా ఇప్పుడు ... ఈవిడ ... అని తను ఆలోచిస్తూ ఉండగా—

"సారీ! మిమ్మల్ని ఒంటరిగా వదిలేసి వంటగదిలో ఉండిపోయాను" అంటూ విశాలాక్షిగారు ఫలహారాలూ, టీ ఉన్న ట్రేతో వచ్చారు. తను మర్యాద పూర్వకంగా లేచి, "నమస్తే" అంటూ తల ఎత్తి, ఆమె వంక చూశాడు.

అందంగా, ఒంటికి హత్తుకున్నట్లున్న ఆర్గండీ చీర, ఎత్తుగా నడినెత్తి మీదికి వేసుకున్న జుట్టు ముడి, ముఖానికి దట్టంగా వేసుకున్న పౌడర్ కాంపాక్ట్— అప్పుడే ఫ్రెష్‌గా మేకప్ చేసుకుని వచ్చినట్లుంది. ఆమె వాడిన ఫారిన్ పెర్‌ఫ్యూమ్ పరిమళం గది అంతా ఆక్రమించి ఏదో వెగటు, వికారం కలిగిస్తూంది.

'ఈవిడ ఇంతసేపు కిచెన్‌లో ఉన్నా నంటూంది కానీ, కనీసం గంటనించైనా మేకప్పుతూ ఉండే ఉంటుంది' అను



కున్నాడు తను. ఆవిడతో మాట్లాడాలన్నా, ఆవిడవైపు చూడాలన్నా మనస్కరించలేదతనికి. ఆవిడ తనతో నవ్వుతూ, ఆప్యాయంగా మాట్లాడుతూంటే తను అదోలా ఇబ్బంది పడ్డాడు.

'ఆవిడ అనవసరంగా, ప్రయత్నపూర్వకంగా నవ్వుతుంది' అనుకున్నాడు. ఆవిడే మళ్ళీ సంభాషణ మొదలుపెడుతూ, "అరుణకి ఈవేళ కాలేజీ అయిన తరవాత ప్రాక్టికల్ క్లాసుందట. ముందర తెలియలేదు. తను రాలేక పోయినందుకు, మిమ్మల్ని డిసప్పాయింట్ చేసినందుకు సారీ చెప్పమని ఫోన్ చేసింది" అని చెబుతూ ఆవిడ కెటిల్‌లోంచి కప్పులోకి టీ వంచుతూంటే ఆవిడ పమిట జారిపోయింది. కానీ, ఆవిడ అదేమీ గమనించడంలేదో లేక, గమనించనట్లు నటనో కానీ, పమిట సర్దుకోకుండానే తనకి టీ కప్పు అందిస్తూంటే తను చాలా ఇబ్బందిగా ఫీలయ్యాడు. అప్పుడే ఆమె అంటే తన కొక విధమైన ఎలర్జీ కలిగింది. ఆ తరవాత అతని కక్కడ ఉండాలనిపించలేదు. ఆవిడ ఏదో మాట్లాడుతూంటే ముభావంగా, అవును, కాదు అంటూ త్వరత్వరగా టీ తాగటం కానిచ్చాడు. ఆవిడ ప్రవర్తన అంతుపట్టకుండా ఉంది. 'ఏమిటి ఈ ప్రవర్తన కర్థం? ...' అనుకున్నాడు. ఆ తరవాత ఆలోచించటానికి కూడా మనస్కరించలేదు.

ఆవిడ దగ్గిర సెలవు తీసుకుని వచ్చేస్తూంటే, ఆవిడ సాగనంపటానికి వీధి వరండా దాకా వచ్చింది. వరండాలో లైటు లేదు. వెన్నెల వెలుగు మాత్రం ఉంది కొద్దిగా.

"వస్తానండి. టీకి చాలా థాంక్స్" అని వచ్చేయబోతూంటే ఆవిడ— "మళ్ళీ ఎప్పుడు వస్తారు? అరుణ అడిగితే చెప్పాలి నేను. పోనీ, ఉండి పోకూడదూ ఈ రోజు?" అని అంటూంటే, ఆవిడ గొంతులో మార్పు, ఆ చూపులు ... "క్షమించండి, వెళ్ళాలి" అంటూ తలవంచుకుని వచ్చేశాడు.

ఆ తరవాత అనుకోకుండా ఒకసారి అబిడ్స్‌లోను, మరొకసారి సినిమా హాలులోను కలుసుకున్నప్పుడు మాట్లాడక తప్పలేదు. ఆమెను చూసిన కొద్దీ, ఆలోచించినకొద్దీ తూష్ణీభావం కలగ సాగిందే కానీ, గౌరవము, సానుభూతి లేశమంతైనా కలగలేదు.

'తన పరిస్థితి ఎంత తమాషాగా ఉంది! తను వివాహం చేసుకోవలసిన యువతిని కాక, ఆమె తల్లిని గురించే ఎక్కువ ఆలోచిస్తున్నాను' అనుకుని తనలో తానే నవ్వుకున్నాడు.

ఎన్నోసార్లు శేఖర్‌ని ఈ విషయం గురించి అడగాలని, వారింటికి వచ్చే మనుష్యులను గురించి ఆరా తీయాలని అనిపించినా, తన అనుమానం బయట పెట్టటానికి సందేహించి ఊరుకున్నాడు. ఇలా విశాలాక్షి గారి వింత ప్రవర్తనను గురించి ఆలోచిస్తూ నిద్రలోకి జారిపోయాడు ప్రసాద్.

మరునాడు బి. ఎస్‌సి. ఫైనల్ వాళ్ళ క్లాసు తీసుకుంటున్నాడు ప్రసాద్. చాలా తీవ్రంగా ఆర్క్యియోప్టెరిక్స్ గురించి చెబుతూ, ఒక జనరల్ క్వెశ్చన్ చర్చిస్తూ, ఎస్సేకోసం రిఫర్ చేయవలసిన పుస్తకాల పేర్లు, రచయితల పేర్లు చెబుతూండగా అతని దృష్టి క్లాసులో ఆఖరి వరసలో కూర్చున్న ఒక స్టూడెంటుపై నిలిచింది. అతను ప్రసాద్ చెబుతున్నవేవీ నోట్ చేసుకుంటున్నట్లు లేడు. అతని చేతిలో పెన్ను లేదు. అతని కసలు ఇది క్లాసు రూమ్ అని కానీ, క్లాసు జరుగుతున్నదని కానీ గుర్తున్నట్లు కూడా లేదు. తీవ్రంగా ఏదో పుస్తకం చదువుతున్నాడు తల వంచుకుని.

అది కనిపెట్టిన ప్రసాద్ ముఖం



ప్రేమిస్తావనీ, చాలా నియమబద్ధంగా ఉంటావనీ, అవినీతి, అన్యాయము నీ సహాత్రం సహించవనీ, ఎంత త్వరగా ఎదటి వారిపై ఆప్యాయతనీ, స్నేహాన్నీ పెంచుకుంటావో, అంత త్వరగానే అస హ్యాన్నీ, ద్వేషాన్నీ కూడా పెంచుకుంటావనీ, నీ ఆగ్రహానికి గురైనవా రింత వరకూ బాగుపడలేదనీ ..." ప్రసాద్ అంటే హీరో వర్షిప్‌తో చెప్పుకుపోతున్నాడు శేఖర్. ప్రసాద్ కళ్ళలోకి వెలుగు వచ్చిం దిప్పుడు. "చాలుచాలు! అది వినాలనే అడిగాను ... ఊఁ ..., ఇంతకీ, వాళ్ళకి వచ్చిన 'డామినీరింగ్ అండ్ ఎగ్రెసివ్ పర్సనాలిటీ' అన్న అభిప్రాయం కలిగేలా చేశావన్న మాట ... సరిగ్గా నే నూహించినదే జరిగింది. ఇంక సందేహించ నక్కర లేదు." శేఖర్ ఇదేమీ అర్థంకాక, తెల్లబోతూ, "దేన్ని గురించి? ... ఏమంటున్నావు అసలు?" అని అడిగాడు.

ప్రసాద్ నవ్వేసి, మాట మారుస్తూ, "పోనీలే కానీ, రేపు ఒక వేళ ఆవిడ ఫోన్ చేస్తే ఏమని చెబుతావు?" అని అడిగాడు.

"ఏముందీ ... నువ్వు చెప్పిన సమాధానమేగా! 'నా స్నేహితుడికి ఇప్పుడిప్పుడే పెళ్ళి చేసుకోవాలన్న ఆసక్తి' ..." శేఖర్ మాట ఇంకా పూర్తికాకుండానే అందుకుని అన్నాడు ప్రసాద్: "ఆహాహా, అదికాదు జవాబు! ఇప్పుడు నా నిర్ణయం మారిందిలే మరి! నువ్వేం చెప్పాలో తెలుసా? మా ప్రసాద్‌కి మీ అరుణ చాలా నచ్చిందట! వివాహం అతి త్వరలో... కాదు కాదు. అత్యంత త్వరలో, అంటే నీకు తెలుసుగా ... నా ... ప్రీమెరేజ్ ప్రయాణం! అది, నా ... కాదు, మా హనీమూన్ అయేలా శీఘ్రంగా ..."

ప్రసాద్ చెప్పిన శుభ వార్త నమ్మలేనట్లు, "నిజమేనా ... ప్రసాద్..." అన్నాడు శేఖర్, ప్రసాద్‌తో కరచాలనం కోసం చేయి చాపుతూ. శేఖర్ చేతిలో చేయి వేస్తూ, "నిజమే, బ్రదర్! తప్పకుండా అలా అని చెబుతావు కదూ? ఏ ఆడంబరాలూ వద్దనీ, అర్జెంటుగా ముహూర్తం కావాలనీ, చెబుతావుగా? అఁ! అన్నట్లు విశాలాక్షిగారు కనక ఫోన్ చేయకపోతే, నీ అంతట నువ్వే రింగ్ చేయి! పోనీ, స్వయంగా నువ్వు వాళ్ళింటికే వెళ్ళకూడదూ రేపు ...?" అభ్యర్థనా పూర్వకంగా అన్నాడు ప్రసాదు.

"ఓ. ఎస్, అలాగే, తప్పకుండా ..." అన్నాడు శేఖర్, ఎక్కడో చూస్తూ.

ప్రసాద్‌కి ఎందుకో శేఖర్ చాలా ముభావంగా, అదోలా ఉన్నాడు అనిపించింది. అందుకే అడిగాడు: "శేఖర్! నా వివాహ నిర్ణయం గురించి విని నువ్వెంతో సంతోషిస్తావనీ, ఏదేదో చేసేస్తావనీ అను



వికసిత ఫోటో—ఎస్. రామయ్య (హైదరాబాదు)

కున్నాను... కానీ ..." సందేహించాడు ప్రసాద్.

ఏదో ఆలోచిస్తూండిపోయిన శేఖర్, ప్రసాద్ మాటలకి తేరుకుని, "ఛ ఛ, నేను సంతోషించక పోవట మేమిటి? నేను ఇంకేదో ఆలోచిస్తున్నాను, ప్రసాద్ ... నిన్ను గురించేలే! చెప్ప మంటావా? ప్రసాద్! నేను నిన్ను ఆప్త మిత్రుడుగా, అత్యంత సన్నిహితుడుగా భావించి నీ దగ్గిర ఎప్పుడూ ఏ రహస్యాలూ దాచుకోలేదు. మరి నువ్వు నన్ను చాలా దూరంలో ఉంచుతావని ఇప్పుడే తెలిసింది. నువ్వు ఇంట్రోవర్ట్‌వి, ప్రసాద్!"

శేఖర్ ఎందుకు కష్టపెట్టుకుంటున్నాడో తెలియక, "అదేమిటి అలా అంటావు? ఇప్పుడు ఏమయింది?" అన్నాడు ప్రసాద్.

"ఏమయిందో నీకు నిజంగా తెలీదా? ఇన్నాళ్ళూ ఆ సంబంధం అంటే ఏదో విముఖత చూపించావు! ఎందుకో నా కర్థం కాలేదు. అడిగినా, నువ్వు చెప్పకుండా తోసిపుచ్చావు! ఈ రోజు హఠాత్తుగా ఈ నిర్ణయం ... ఇది ఇంకా ఆశ్చర్యకరంగా ఉంది ..." అన్నాడు శేఖర్ నిష్ఠూరం చేస్తూ.

శేఖర్ కోపానికి కారణం తెలిసిన ప్రసాద్ గట్టిగా నవ్వేస్తూ అతని భుజం చరిచి, "ఓ, అదా... ఉండు, చెబుతాను" అంటూ, పొద్దున్నుంచీ ఒక్క క్షణం కూడా వదిలి పెట్టకుండా చదివి, కూడా తీసుకు వచ్చిన ఆ పుస్తకాన్ని జేబులోంచి తీసి చేతిలో పెట్టుకుని తెరుస్తూ, చూస్తూ—

"శేఖర్! నాకు విశాలాక్షిగారి ప్రవర్తన మొదటినించీ ఎబ్బెట్టుగా, హాస్యాస్పదంగా తోచింది ..." అంటూ తను ఏ విధంగా ఆలోచించి, అనుమానించి, సందేహించాడో చెప్పి, విశాలాక్షిగారంటే కలిగిన సందేహమూ, అరుణపై కలిగిన సదభిప్రాయమూ, ఇష్టమూ, అరుణని వదులుకోలేక, విశాలాక్షిగారి ప్రవర్తన ఆమోదించలేక, ఎటూ తేల్చుకోలేక నానా సిక సంఘర్షణలో నలిగి పోవటమూ... అదంతా ప్రసాద్ చెబుతూంటే శేఖర్ నిశ్చేష్టుడై విన్నాడు. ఆఖరున ఆశ్చర్యంగా, "మరి ఇప్పుడు, ఈ నిర్ణయం?" అని అర్థంకాక అడిగాడు శేఖర్.

ప్రసాద్ నవ్వి, తన దగ్గిరున్న పుస్తకంలో తను గుర్తు పెట్టిన పేజీలు తెరిచి, అండర్‌లైన్ చేయబడి ఉన్న వాక్యాలు వేలితో చూపిస్తూ, "ఈ పేరా చదువు. నీకే తెలుస్తుంది!" అన్నాడు. అందులో ఇలా ఉంది:

"అరణ్యాలలో చెట్ల మీద బోలెడన్ని కోతులు కలిసి జీవిస్తున్నప్పుడు, కొన్ని సమయాలలో ఒక్కొక్క ఆడకోతి ప్రవర్తన చాలా వింతగా ఉంటుంది. బలహీనురాలైన ఆడకోతి బలిష్ఠమైన, దుండగీడు అయిన మగ కోతి ద్వారా ఏదైనా సహాయంకానీ, ఉపకారం కానీ—అంటే ఒక పండు, కాయ వంటి ఆహారమో, తన పిల్లలను జాగ్రత్తగా కాపాడవలసిన బాధ్యతలాంటివి—పొందవలసి వచ్చినప్పుడు, లేక ఏ కారణం వల్లనైనా మగకోతికి తనపై ఆగ్రహం కలిగి చంపటానికి వచ్చినప్పుడు, అది శారీరకంగా మగకోతితో యుద్ధంచేసి గెలవగలనన్న ధైర్యం లేనప్పుడు, ఆడకోతి దొంగ వటనలుచేసి, సంగమాని వేషాలు వేసి మగకోతి సాంగత్యము, పొందు కోరుతున్నట్లు నటించి, మగకోతి లోని కోర్కెను రెచ్చగొట్టి, ఆ మగకోతి కోపాన్ని మరిచిపోయేలా ఆలోచనలు పక్కదారులు తొక్కించి, అంటే మగకోతిలోని ఎగ్రెసివ్ నేచర్‌ను తగ్గించి, తనకు కావలసిన ఉపకారం పొందుతుంది. తీరాచేసి మగకోతి అత్యంత ఆనందంతో, ఆడకోతిని పొందే సుఖించాలన్న వాంఛతో దానిని సమీపించినప్పుడు, ఆడకోతి ఛెంగున గెంతి అందకుండా ఎక్కడికో పారిపోతుంది. తాని తాను బలిష్ఠమైన కోతినుంచి రక్షించుకోటానికే తప్ప, ఆ దొంగ వేషాలూ, చేష్టలూ సాంగత్యం కోరి మాత్రం చేయదు. ఆడకోతి ఈ చేష్టని 'రీ—మోటివేటింగ్ ఆక్టివిటీ' అంటారు. ఈ ఇన్‌స్టింక్ట్ 'హ్యూమన్ బీయింగ్స్'లో కూడా స్త్రీ జాతిలో అక్కడక్కడ కనబడుతూ ఉంటుంది. అయితే, మనిషి సంఘ జీవి అయ్యి, కొన్ని నీతి, నియమాలను, ధర్మాలను కలిగి ఉండటం వల్ల, ఈ రకం 'ఇన్‌స్టింక్ట్' మనుషులలో అనేక అపార్థాలకీ, అనర్థాలకీ దారితీసే ప్రమాదం ఉంది." *